# కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్నం

ఎ.డి.యమ్./Food Processing/2021-22 తేది. 22.11.2021

## ముఖ్యమైన సర్క్యులర్

విషయము : జిల్లాలోని కుటీర సూక్ష్మ ఆహారశుద్ధి (Food Processing) పరిశ్రమలకు ఋణ సదుపాయం కల్పించుట - గురించి.

సూచిక : బ్యాంకు పర్సన్స్ ఇన్‌చార్జి కమిటీ తీర్మానము నెం.3, తేదీ.05.11.2021.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని కుటీర, సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వము ప్రోత్సాహమిస్తున్న తరుణంలో జిల్లాలోని అట్టి పరిశ్రమలకు ఆర్థిక తోడ్పాటునందించుటకుగాను బ్యాంకు పర్సన్స్ కమిటీ వారు పై సూచిక దాఖలా ఆమోదించినందున, సదరు పథకము యొక్క విధివిధానములను ఈ దిగువ ఉదహరించబడినవి.

***విధివిధానములు :***

1. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఈ పథకములో రెండేళ్లకు పైగా ఉన్న చిన్న చిన్న వ్యాపారాలకే కాకుండా క్రొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చే ఔత్సహికులకు ప్రోత్సాహం లభిస్తుంది.

2. ఈ పథకములో రైతు ఉత్పత్తి సంఘాల (FPOs), స్వయం సహాయక సంఘాలు (SHGs), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (PACS), ఇప్పటికే ఉనికిలో ఉన్న సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలు మరియు ఆసక్తి గల ఔత్సహికులు అర్హులు.

3. ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క పంటను (ODOP) ప్రోత్సాహించులాగున ఈ పథకము రూపొందించబడినది. కృష్ణాజిల్లాకు సంబంధించి మామిడి ఉత్పత్తులను, ఉత్పత్తిదారులను ఈ పథకము ద్వారా ప్రోత్సాహించవలసియున్నది. అయితే ఇతర ఉత్పత్తులను కూడా ప్రోత్సహించుటకు కూడా ఈ పథకములో అవకాశము కలదు.

4. పచ్చళ్లు, తినుబండారాలు, మసాలదినుసుల తయారీ, మామిడి తాండ్ర, మామిడిగుజ్జు మరియు ఇతర ఉత్పత్తులు తయారు చేయు పరిశ్రమలకు పెట్టుబడుల నిమిత్తం ఋణములు బ్యాంకు ద్వారా మంజూరు చేయవలసియుంటుంది.

5. యూనిట్ కాస్టు నందు 10% మార్జిన్ మనీ ధరఖాస్తుదారు నుండి వసూలుపరచగా మిగిలిన 90% మొత్తం బ్యాంకులు ఋణములు మంజూరు చేసిన పిమ్మట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములచే 35% మొత్తం (గరిష్టంగా రూ.10.00 లక్షలు) సబ్సిడీగా అందజేయబడుతుంది. ఈ సబ్సిడీలో కేంద్ర 60% భరిస్తుండగా 40% రాష్ట్ర

ప్రభుత్వం వారు భరించుట జరుగుతుంది. అయితే పి.ఎ.సి.యస్‌లకు మంజూరు చేయు యూనిట్లకు సబ్సిడీ గరిష్ట పరిమితి లేదని తెలియజేయబడినది.

6. ఇట్టి యూనిట్లకు ఋణము మంజూరు చేసినట్లయితే 11% సాధారణ వడ్డీ మరియు వాయిదా మీరిన పక్షంలో 2% అపరాధపు వడ్డీ అదనంగా వసూలు చేయవచ్చును.

7. RBI/NABARD నిబంధనల ప్రకారం రూ.1.60 లక్షలు దాటిన ఋణ మొత్తమునకు స్థాపించబడిన యూనిట్‌తో పాటు కొల్లేటరల్ సెక్యూరిటి అదనంగా పొందవలసియున్నది.

8. బ్యాంకు నిబంధనల ప్రకారం రేటింగ్స్‌కు లోబడి ఋణములు మంజూరు చేయవలెను.

9. ఈ పథకమునకు జిల్లాలో అమలు చేయు నిమిత్తం విరివిగా ప్రచారంగావించవలసిందిగా బ్రాంచి మేనేజర్లు, సూపర్‌వైజర్లను కోరడమైనది.

10. ఈ ఋణములు మంజూరు చేయు అధికారం బ్యాంకు ముఖ్యకార్యనిర్వహణాధికారి వారికి కలదు. ఫీల్డ్ ఇన్స్ట్రక్షన్‌కు సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్న విధివిధానములు అమలులో ఉండును.

11. ఈ పథకమునకు సంబంధించిన అన్నీ వివరములు https://pmfme.mofpi.gov.in/pmfme లో అందుబాటులో ఉండును.

12. వెబ్‌సైట్ నందు ఋణము పొందగోరు ఉత్పత్తిదారులు ధరఖాస్తు చేసుకున్నట్లయితే, అట్టి ధరఖాస్తులు సంబంధిత డిపార్టుమెంట్‌చే బ్యాంకుకు మంజూరు నిమిత్తం సిఫార్సు చేయబడును.

ఈ పథకమునకు జిల్లాలో అమలు చేయు నిమిత్తం విరివిగా ప్రచారంగావించవలసిందిగా బ్రాంచి మేనేజర్లు, సూపర్‌వైజర్లను కోరడమైనది.

ముఖ్య కార్యనిర్వహణాధికారి

టు,

అందరు బ్రాంచి మేనేజర్లకు / సూపర్‌వైజర్లకు.

అందరు సీనియర్ అధికారులకు.

అందరు సెక్షన్లకు / న్యాయ సలహాదారులకు.

బ్యాంకు చైర్‌పర్సన్ వారి పేషీకి.